# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

10.03.2026


## ఎజెండా అంశం 6,10 పై డీసెంట్ నోటీసు ఇచ్చిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

**తాండూరు,మార్చి 9 నీలగిరి వార్త :**



మున్సిపల్ ఎజెండా అంశం 6,10 పై బీఆర్ఎస్ కౌన్సిలర్లు డీసెంట్ నోటీసు అందజేచసినట్లు మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ తెలిపారు. సోమవారం తాండూర్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు ఆధ్వర్యంలో తాండూర్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ కి డీసెంట్ నోటీసు ఇవ్వడం జరిగింది. సమావేశానికి సంబంధించిన ఎజెండాలో మొత్తం 11 అంశాలు ఉండగా, అందులో ఎజెండా అంశం నెంబర్ 6 , ఎజెండా అంశం నెంబర్ 10 విషయాలపై మా అభ్యంతరాలను తెలియజేస్తూ అధికారికంగా నోటీసు అందజేశారు. ఎజెండా అంశం 6 ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మున్సిపాలిటీలో ఉన్న టాటా హిటాచి జెసిపి యంత్రానికి సంబంధించిన వీడి భాగాలను కొనుగోలు చేయుట గురించి జెసిపి రిపేర్ గురించి 486000 రూపాయలు పెట్టడం జరిగిందన్నారు. గత కౌన్సిల్ మీటింగ్లో జెసిపి రిపైర్ గురించి 13 లక్షల రూపాయలు పెట్టడం జరిగిందని, ఎప్పుడు చూసినా మళ్లీ జెసిపి రిపేర్ లోనే ఉంటది కాబట్టి దాని గురించి ఆబ్జెక్షన్ చేయడం జరిగిందన్నారు. ఎజెండా అంశం 10 పూరపాలక సంఘం తాండూర్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా స్టేట్ మ్యాచింగ్ గ్రాండ్స్ ఎస్.ఎఫ్.సి మరియు ప్రగతి నిధుల ద్వారా పరిపాలన ఆముదం పొందిన పనులు మరియు వాటి అమలు విధానం గురించి రెండు అంశాల పైన డీసెంట్ నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఆ అంశాలపై సరైన చర్చ జరగాలని ,తగిన నిర్ణయాలు తీసుకోవాలని మేము కోరుతున్నామన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట మండలం లోని గ్రామ పంచాయతీల అభివృధి పనుల కోసం నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు, జిల్లా ఇంచార్జి మంత్రి గౌరవ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ... అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి ఆయా సంబంధిత జిల్లా కలెక్టర్ కుతెలపడం జరిగింది ...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న మండల అధ్యక్షులు వెంకటయ్య , నవాబ్ పెట్ సర్పంచ్ నరసింహా రెడ్డి , చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , పులు మామిడి సర్పంచ్ నర్సింలు , నరేగూడ సర్పంచ్ దశరథ్ , చించల్ పెట్ సర్పంచ్ అనంత రాములు , యావాపూర్ సర్పంచ్ లక్ష్మణ్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్ , గంగ్యాడ సర్పంచ్ మల్లేష్ , పూలపల్లి శ్రీనివాస్ రెడ్డి , మహేందర్ రెడ్డి , ఉపేందర్ రెడ్డి , శ్రీనివాస్ ,అమీర్ ఖాన్ , మిరాజ్ , పాండు రంగా రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి వారి కల్యాణం జాతర లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ బేలిజ మేడల్లమ్మ వారి సమేత మల్లికార్జున స్వామి వారి కల్యాణం జాతర మహోత్సవంఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు లిలిజెక్కుల మల్లేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగాడీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ మరియునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, కావాలి గణేష్, బొట్ల విజయ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, పరశురాం గౌడ్, ధర్మా రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ 70వ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

సంఘ సేవకులు, వ్యాపార వేత్త రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ 70 వ జన్మదిన వేడుకలు చందానగర్ డివిజన్ దీప్తి శ్రీ నగర్ లోని వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ఓం ప్రకాష్ గౌడ్ ను శాలువతో సత్కరించి వారి చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,తాంద్ర రాంచందర్ గౌడ్, రాజేష్ గౌడ్, మహేందర్ ముధిరాజ్,రాజు, జనార్దన్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొనారు.



# ఐదు మహిళా సమైక్య సంఘం నిర్మాణానికి - విప్ శంకుస్థాపన

### - మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..వేములవాడ అర్బన్ మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు.. వేములవాడ అర్బన్ మండలం అనుపురం మారుపాక చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘం నిర్మాణానికి విప్ శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా.. ఆర్థికంగా నిలబెడుతూ వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లులను లక్ష అధికారులు చేయాలని పావలా వడ్డీ రుణాలు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతమిచ్చారని గుర్తు చేశారు. మహిళలను లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దా లని ఆయన సంకల్పించారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘా లను పట్టించుకోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరి మితం చేసిందని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.









## బండరావిరాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త (మార్చి 9):**

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, బండరావిరాల గ్రామంలో సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గ్రామ పంచాయతి కార్యాలయం అవరణలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామాభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తిస్తూ, వారిని గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎంపీడీఓ శ్రీవాణి ,ఎస్ఐ ప్రియాంక రెడ్డి ,హెల్త్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మహిళా సాధికారత ఉన్న చోట సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఒక పురుషుడు చదువుకుంటే ఆ వ్యక్తికి మాత్రమే పరిమితం కావచ్చు, కానీ ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబమే విద్యావంతులవుతుందని అన్నారు.

ఇలాంటి చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మహిళల గౌరవించడం చాలా సంతోషకరమన్నారు.

**సమాజ సేవలో మరియు విద్యా రంగంలో తోడ్పడుతున్న పలువురు మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు.**

కార్యక్రమము లో పాల్గొన్న అధికారులు ఎంపీడీఓ యు.శ్రీ వాణి, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ పి.ప్రియాంక రెడ్డి,



మండల మెడికల్ ఆఫీసర్ డా.ప్రియాంక, ఐసిడిఎస్ సూపర్వైసర్ వనజ,ఎస్ఈఆర్పి సిసిసుశీల,జెడ్పిహెచ్ఎస్ వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి,సబ్ సెంటర్ ఇంచార్జ్ డా శ్రేయ, బండ రావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్, ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్ , గ్రామ వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్, యేడవల్లి సుస్మిత రమేష్,ఏప్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్,గుండ్ల భవాని శివ ముదిరాజ్,కొత్త అరుణ్ కుమార్ గౌడ్ ,కోదాసు మణెమ్మ,కందికంటి నర్సింగ్ రావు, నేమూర్గోముల మహేష్ మరియు మహిళా సంఘాల నాయకులు,ఆశా వర్కర్స్,గుండోజి రంగదాస్ ట్యూషన్ టీచర్స్, ఎంయన్అర్ఈజిఏ సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్,ప్రభుత్వ పాఠశాల టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మియాపూర్ నీలగిరి వార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026 సందర్భంగా మియాపూర్ డివిజన్లో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలకు మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన నివాసితులు ఉత్సాహంగా హాజరయ్యారు. ముఖ్యంగా జేపీ నగర్, ప్రగతి ఎన్క్లేవ్, టీఎన్ నగర్, చిరంజీవి నగర్, ఆర్బీఆర్ కాలనీ, ఎస్ఆర్ ఎస్టేట్స్, సాయిరామ్ నగర్, శ్రీరంగపురం కాలనీ, అరవిందో కాలనీ, స్టాలిన్ నగర్, మయూరి నగర్, బీకే ఎన్క్లేవ్ మరియు నాగార్జున ఎన్క్లేవ్ ప్రాంతాల మహిళలు విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగీతం, రాజకీయాలు, ఆశా సేవలు, సామాజిక సేవ, బాలగోకుళం కార్యక్రమాలు, న్యాయ వృత్తి, ఫిట్నెస్ కోచింగ్, సోషల్ మీడియా, ఐటీ రంగం మరియు సమాజ సేవ వంటి విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరిచిన సుమారు 60 మంది మహిళా ప్రతిభావంతులను శాలువాలతో సత్కరించి “మహిళా ప్రతిభా పురస్కారాలు” అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తమ ప్రతిభతో సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను అభినందిస్తూ, వారు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకి కాలనీ వాసులు అభినందించారు,ఈ సందర్భంగా అసోసియేషన్ మహిళలు మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ సేవా



కార్యక్రమాలను నిర్వహిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ నిజమైన ప్రజా సేవకుడని ప్రశంసించారు. మహిళలకు గౌరవం, ప్రోత్సాహం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఆయన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు , నివాసితులు ఎండి బాషా, భాస్కర్ రెడ్డి, లోకేష్, కేశవ్, ప్రసాద్, రమేష్, శంకర్, రాణి, కవిత, శశి తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీమతి యలమంచి నవ్యశ్రీ గారు మరియు టీమ్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు హాజ రయ్యారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యత మరియు సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో విజయవంతంగా ముగిసింది.


# స్నిగ్ధ భారతి గ్యాస్ ఏజెన్సీపై ఫిర్యాదు

**- డెలివరీకి అదనపు ఛార్జీల వసూళ్లపై కలెక్టర్‌కు వినతి..**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రాల్లో ఉన్న స్నిగ్ధ భారతి గ్యాస్ ఏజెన్సీ వినియోగదారుల వద్ద నుండి డెలివరీ చేస్తూ అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బాధితులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.. గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మించి డెలివరీ ఛార్జీలు 30 నుండి 40 రూపాయలు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వినియోగదారులు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన కింద పేద ప్రజలకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇస్తున్నారు. ఈ విషయంలో దరఖాస్తు చేయడానికి వెళ్తే మా దగ్గర లేదు మాకు ఎలాంటి ఆదేశాలు రాలేవు అని చెప్పడంతో కేంద్రం ప్రభుత్వం మీకు దగ్గరలో ఉన్న గ్యాస్ ఏజెన్సీలో వెళ్ళి దరఖాస్తు చేసుకోండి చెప్తున్నారు.మీరు ఇవ్వము అని చెప్పడం పద్ధతి కాదు...ఇవ్వము అన్నట్లు మీరు ఏమైనా రాసి ఇవ్వండి మరి అంతే మీకెంది ఇచ్చేది అంతగా కావాలంటే మీరు డబ్బులు ఇచ్చి తీసుకోండి అని దురుసుగా మాట్లాడు తున్నారు....ఈవిషయంపై 07/03/2026 రోజు నవాబుపేట్ గ్రామ పరిధిలో గ్రామసభలో ఈ విషయంపై సర్పంచ్ గారికి దరఖాస్తు ఇవ్వగా గ్రామ సర్పంచ్ వెంటనే సంబంధిత ఏజెన్సీ యజమాని వారికి ఫోన్ చేసి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు అని దరఖాస్తు వచ్చింది ఇలా చేయడం కరెక్ట్ కాదు మీరు అదనపు చార్జీలు వసూలు చేయడం బంద్ చేయాలి అని చెప్పగా యజమాని దురుసుగు మీరు ఎవరికి చెప్తారో వాళ్లకు చెప్పండి నన్ను ఎవరు అయిన అడిగితే వారికి సమాధానం చెప్తా అని చెప్పడం జరిగింది. ఈ విషయంపై ఈ రోజు జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు ఇచ్చి సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. వినియోగ దారులపై అన్యాయంగా వసూలు చేస్తున్న అదనపు ఛార్జీలను వెంటనే నిలిపివేసి, గ్యాస్ సరఫరా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని



విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

**- సొంటిరెడ్డి పున్నారెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి వేడుకలలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి తో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి మహదేవపురం డివిజన్లో డివిజన్ లో డబల్ బెడ్ రూమ్ లో మహిళా కమిటీ వారు ఆహ్వానం మేరకు ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి తో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలను గౌరవిస్తారో అక్కడ దేవతలు నివసిస్తారు.స్త్రీలను గౌరవించే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుంది.స్త్రీకి గౌరవం ఉన్న చోట శాంతి, సంతోషం, సిరిసంపదలు ఉంటాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ ,కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు సొంటి రెడ్డి చైతన్య ,డాక్టర్ నవ్య, సరిత మరియు వారి టీం పాల్గొనడం జరిగినది.




# జాగృతి సొసైటీ అధ్యక్షురాలు సిసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎ.శివ పార్వతి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ లో శివ పార్వతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి బిజెపి జిల్లా ఇంచార్జ్ మల్లారెడ్డి, ఏవి రావు, లోక్సత్తా రవీందర్, పుప్పాల భాస్కర్, పెద్ద మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా మణులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు శాలువాలతో సత్కరించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జీవితంలో మహిళల ప్రాధాన్యత ఏ విధంగా ఉందో వివరించారు. ఒక తల్లిగా, భార్యగా చెల్లిగా, అక్కగా జీవితంలో ఎలాంటి బాధ్యతలను పోషించగలరు వివరించారు. మహిళలు అబలలు... కాదు సభలలు.. జననాలను గమనాలను శాసించగల ఒక నిశ్శబ్ద విప్లవమే మహిళ... తరతరాల అంతరాల దొంతరలను తొలగిస్తూ అన్ని రంగాలలో పురుషులకు దీటుగా మహిళలు స్వశక్తితో ఎదుగుతూ ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలుస్తుండడం ఎంతో గర్వకారణం అని గుర్తు చేశారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలను సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ బిక్షపతి, మక్కేన లక్ష్మమ్మ, జయశ్రీ, హీరాబాయి, ఉష, జ్యోతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎస్.ఆర్. నాయక్ నగర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరోమణి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. వారి సమక్షంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హన్మంత్ రెడ్డి గారు పలు సంస్కృత కార్యక్రమం లో గెలపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమ్మాన్నగారి శ్రీధర్ రెడ్డి, డీసీసీ మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి,మన్నే రాజు,ఆకుల హరికిరణ్,రంగా రావు,నాగిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్,మరియు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# రామప్రభు ఆధ్వర్యంలో ప్రగతి ఎన్‌క్లేవ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ , కార్యక్రమ నిర్వాహకుడు అట్టేపల్లి రామప్రభు సమక్షంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మియాపూర్ పోలీస్ విభాగానికి చెందిన ఎస్.ఐ. మౌనిక విచ్చేసి మహిళలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, వినోదాన్ని అందించేందుకు లెమన్ అండ్ స్పూన్,ప్రొటెక్ట్ యువర్ బెలూన్, ఫిల్ ద వాటర్ బాటిల్, తగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక ఆటలు నిర్వహించారు.పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.5,000 విలువైన గిఫ్ట్ రెండవ బహుమతిగా రూ.3,000 విలువైన గిఫ్ట్ ప్రకటించడం జరిగింది. అలాగే పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహు మతులు కూడా ప్రకటించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ. మౌనిక మాట్లాడుతూ మహిళలు సమాజానికి శక్తి, కుటుంబానికి బలం అని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ ప్రతిభను చూపిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు.అట్టేపల్లి




రామప్రభు మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని, వారి కృషి వల్లనే సమాజం సుస్థిరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం, అవకాశాలు మరియు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణలో ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ కమిటీ సభ్యులు, ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, కాలనీ మహిళలు, పిల్లలు నివాసితులు కలిసి భాగస్వామ్యం అయ్యారు. సుమారు 300 మందికి పైగా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# సేవా ప్రయాణంలో మరో మకుటం..

**- యలమంచి ఉదయ్ కిరణ్‌కు ప్రతిష్టాత్మక "సేవా రత్న" అవార్డు ప్రదానం..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ప్రముఖ సామాజిక కార్యకర్త, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ కి ప్రతిష్టాత్మకమైన "సేవా రత్న" అవార్డు ప్రదానం చేయబడింది. గచ్చిబౌలిలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన "కమ్మ ఐకాన్ లెజెండరీ అవార్డ్స్ 2026" కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.ఎస్.వి. రామారావు చౌదరి డైరెక్టర్కమ్మ సంక్షేమ అభివృద్ధి సంస్థ,రాజకీయ విశ్లేషకులు,బండారు మనోహర్ నాయుడు ,అప్పసాని రాజేష్ , ముప్పా అంకమ్మ రావు చౌదరి ,కాకర్ల రంగనాథ్ పలువురు ప్రముఖులు యలమంచి ఉదయ్ కిరణ్ కి "సేవా రత్న" అవార్డును ప్రదానం చేసి అభినందనలు తెలియజేశారు.సమాజ సాధికారత, ప్రజాసేవ మరియు నాయకత్వ రంగాల్లో ఆయన చూపుతున్న విశిష్ట సేవా దృక్పథం, నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్ సేవా కార్యక్రమాలను నిర్వాహకులు విశేషంగా ప్రశంసించారు.సేవా పథంలో పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు,సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యలమంచి ఉదయ్ కిరణ్ గతంలో కూడా పలు జాతీయ స్థాయి పురస్కారాలను అందుకున్నారు. వాటిలో ముఖ్యమైనవి:

- గౌరవ డాక్టరేట్ పట్టా సామాజిక సేవలో విశిష్ట కృషికి గాను

సేవా రత్న నేషనల్ అవార్డు జి హెచ్ పి యు నుండి

- అబ్దుల్ కలాం నేషనల్ సేవా రత్న పురస్కారం విశ్వ ఆర్ట్స్ & మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో

బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రెస్ వింగ్స్ క్లబ్ ద్వారా

ట్రస్ట్ నిర్వహిస్తున్న ముఖ్య సామాజిక సేవా కార్యక్రమాలు..

యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజ హితాన్ని లక్ష్యంగా పెట్టుకుని పలు సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతు అందరూ ప్రశంసలు అందుకుంటున్నారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ వ్యాప్తంగా వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు సమ్మర్ కూలింగ్ స్టేషన్స్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు మరియు జ్యామెట్రీ బాక్సుల పంపిణీ ద్వారా విద్యా సహాయం, వృద్ధాశ్రమాల్లో నివసించే వృద్ధులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు, ఉచిత వైద్య సలహాలు మరియు పరీక్షలతో మెగా మెడికల్ క్యాంపులు, అనాథాశ్రమాల్లో పిల్లలకు పోషకాహార భోజనాల పంపిణీ, దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక అవసరాలకు అనుగుణమైన సామగ్రి పంపిణీ, దివ్యాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు, యువతను ప్రోత్సహించేందుకు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు



ప్రదానం, సమాజంలో క్రీడలను ప్రోత్సహించేందుకు వాలీబాల్ కిట్లు మరియు క్యారమ్ బోర్డుల పంపిణీ, అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ, ఆర్థికంగా బలహీన వర్గాలకు బెడ్ షీట్‌ల పంపిణీ, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కూల్ ఫీజుల చెల్లింపు, క్యాలెండర్ విడుదల మరియు పంపిణీ కార్యక్రమాలు, మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు సన్మానాలు, గ్రేస్ అనాథాశ్రమంలో అన్నదానం కార్యక్రమం, నగర సేవలో ఉన్న 300 మందికి పైగా జి హెచ్ ఎం సి కార్మికులకు భోజన పంపిణీ, ప్రజా సంక్షేమం కోసం మియాపూర్ డివిజన్ వ్యాప్తంగా సమ్మర్ కూలింగ్ స్టేషన్స్ ఏర్పాటు, ఆరోగ్య సేవలు అందుబాటులో లేని వర్గాల కోసం ఉచిత మెడికల్ క్యాంపుల నిర్వహణ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఉదయ్ కిరణ్ స్పందన ఈ సందర్భంగా స్పందించిన యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ..ఈ గుర్తింపు నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మేము చేపడుతున్న ప్రతి సేవా కార్యక్రమం వెనుక మా వాలంటీర్లు, మద్దతుదారుల సమిష్టి కృషి ఉంది. ఈ అవార్డు మాకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోంది. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి పేదలు, అణగారిన వర్గాలకు అండగా నిలవడం నా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.సమాజ హితం కోసం నిరంతరం సేవలందిస్తున్న యలమంచి ఉదయ్ కిరణ్ కి పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు మరియు అభిమానులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నవ్యశ్రీ, లావణ్య, రాధాకృష్ణ, రమేష్, వంశీ, ప్రవీణ్, రాజేష్ చౌదరి, నాగసాయి, సాయి నిఖిల్, రాజేష్, సతీష్, వినోద్, నాని, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు. తదితరులు హాజరయ్యారు.

# నిమ్మల రామకృష్ణ గౌడ్ అద్వర్యంలో హఫీజ్ పేట్ లో ఇఫ్తార్ విందు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

పవిత్ర రంజాన్ మాసం ను పురస్కరించుకొని ఆదివారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో హాఫీజ్ పెట్ డివిజన్ యూత్ కాలనీలో సుమారుగా 1500 మంది పైగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ సాయిబాబా, కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు అల్లాపూర్ కార్పొరేటర్ ఎండి గౌసియా , మాజీ కార్పొరేటర్ రంగారావు , మాజీ కార్పొరేటర్ బొబ్బా నవత రెడ్డి సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు , పెద్ద భాస్కరరావు , మల్లారెడ్డి , రవి యాదవ్ ,అనిల్ ఆనంద్, శేఖర్, రోజా, శ్రీనివాసరావు, శ్రీనివాస్ గౌడ్ , అల్లావుద్దీన్ , సుబ్బరాజు, శివరాజ్ , విజయ్ , శ్రీనివాస్, మల్లేష్, సయ్యద్ సాదిక్ ఇమ్రాన్ , వెంకటేష్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్ , ప్రవీణ్ , జనార్ధన్ , బాబు మోహన్ మల్లేష్ , శ్రీనివాస్ , అమృత్ గౌడ్, రాము, కళ్యాణ్, మహారాజ్ రాజు, నదీమ్, మసూద్, గౌస్, సీతారాం, గోపాల్ , సతీష్ , శ్రీనివాస్, సంపత్ , గౌతమ్ , దిలీప్ జాన్సన్, అశ్వంత్ , రాజు, మజీద్ , తదితరులు పాల్గొన్నారు..ముఖ్యంగా జమీర్, సాబీర్ లు ఈ భారీ ఇఫ్తార్ విందుని సాఫల్యం చేశారు.



# విజయ డెయిరీ బ్రాండ్ పేరుతో గుజరాత్ కల్తీ నెయ్యి!

ప్రైవేట్ వ్యక్తులు విజయ బ్రాండ్ పేరుతో కల్తీ నెయ్యి విక్రయిస్తున్నారంటూ తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సంచలన ఆరోపణలు మేఘన ఫుడ్స్ అనే సంస్థకు విజయ డెయిరీ ఫ్రాంచైజీ ఇవ్వగా, మేఘన ఫుడ్స్ గుజరాత్‌లోని కన్హాన్ డెయిరీ నుండి నెయ్యిని సేకరించి తెలంగాణలో విక్రయిస్తున్నారని.. ఈ నెయ్యిలో వెజిటేబుల్ ఆయిల్ కలిసినట్లు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీణణదీ) నివేదిక ఇచ్చిందని తెలిపిన గుత్తా అమిత్ రెడ్డివిజయ డెయిరీ బ్రాండ్ పేరుతో హైదరాబాద్ మార్కెట్లో నెలకు 100 టన్నులకు పైగా నెయ్యి విక్రయాలు జరుగుతున్నాయని అంచనాతెలంగాణ విజయ డెయిరీకి ఉన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, ఏపీకి చెందిన ప్రైవేట్ యూనియన్లు ఇక్కడ తక్కువ నాణ్యత గల పాలను విక్రయిస్తున్నాయని మండిపడ్డ చైర్మన్ దీని బదులుగా ూూణణజఖీకు కేవలం చిన్న రాయల్టీ అంటే లీటర్ పాలు అమ్మకాలపై ఫెడరేషన్‌కు రూ.1 మాత్రమే వస్తుందని.. రైతులకు, కో-ఆపరేటివ్స్‌కు పెద్దగా లాభం లేదుదీని వల్ల తెలంగాణ, ఏపీ పాడి రైతులకు రావాల్సిన ఆదాయం గండిపడుతోందనితెలిపిన చైర్మన్ డెయిరీ ఫెడరేషన్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ బ్రాండ్లను వాడుకోవడానికి వీల్లేదని, ఈ విషయమై ఏపీ డెయిరీకి ఎన్ని లేఖలు రాసినా స్పందన లేదని అసహనం వ్యక్తం చేసిన అమిత్ రెడ్డి.




## గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

రంగారెడ్డి నగర్ 281 డివిజన్ లోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.కూత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రంగారెడ్డి నగర్ డివిజన్ ( గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలొ) స్థానిక కాంగ్రెస్ నాయకుడు మోతే శ్రీనివాస్ తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన నూతన మంచి నీటి శుద్ధి యంత్రాన్ని ( మినీరల్ వాటర్ ప్లాంట్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి లికాంగ్రెస్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు, అదేవిధంగా పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు...ప్రభుత్వ పాఠశాలలో ఈ మంచినీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు మోతే శ్రీనివాస్ యాదవ్ గారిని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.అనంతరం నిర్వాహకులు కూన శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ స్థానిక నాయకులు బండారు నారాయణ, రమేష్ గరిగే, రమేష్ మంజుల్కర్, తిమ్మయ్య, షాకీర్, శ్యామల, ప్రభాకర్ రెడ్డి, ఎరువ వెంకట్, రమణారెడ్డి, బాలరాజ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, రాకేశ్ ,రిజ్వాన్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు...



# కేశపల్లి హెల్త్ సెంటర్కు మెడికల్ కిట్ అందజేత

### - కేశవపల్లి సర్పంచ్ మబ్బు పావని మాణిక్యం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

పులిమామిడి గ్రామానికి చెందిన రత్నమొల్ల రవీందర్ రెడ్డి కేశపల్లి ప్రాథమిక హెల్త్ సెంటర్ కు మెడికల్ కిట్ ఇవ్వడం జరిగింది తాను ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నారని అని గ్రామస్తులు తెలియజేసారు నవాబుపేట్ మండలం లో పలు గ్రామాల్లో కిట్స్ అందజేయడం చాలా సంతోషంగా ఉంది అయన అన్నారు గ్రామ ప్రజలు సేవ కార్యక్రమలు చేయడం లో ముందుంటారు అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావని మాణిక్యం ఇతర గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతో పాటు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మహనీయుల విగ్రహాలను పరిశుభ్రంగా ఉంచాలని బీఎస్పీ మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కొప్పు రాజయ్య, సోషల్ వర్కర్ మరియు తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లిమెల జ్ఞానేశ్వర్, ఎస్సీ ఆర్ పి సొసైటీ అధ్యక్షుడు పగిడిపల్లి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.సమాజానికి అపార సేవలు చేసిన మహనీయుల విగ్రహాలు పలు ప్రాంతాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తినిచ్చే మహనీయుల విగ్రహాలను గౌరవంగా పరిరక్షించడం ప్రభుత్వం మరియు స్థానిక సంస్థల బాధ్యత అని తెలిపారు.అలాగే రాబోయే నెలలో జరగనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతి మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను మున్సిపల్ అధికారులు అధికారికంగా ఘనంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించడం ద్వారా వారి ఆశయాలు, సేవలు కొత్త తరం యువతకు చేరుతాయని పేర్కొన్నారు.మల్కాజిగిరి పరిధిలో ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, విగ్రహాలను అలంకరించడం, పూలమాలలు అర్పించడం వంటి కార్యక్రమాలను మున్సిపల్ అధికారులు ముందుండి నిర్వహించాలని కోరారు. మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా వారి త్యాగాలు, ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని కొప్పు రాజయ్య, ఎల్లిమెల జ్ఞానేశ్వర్ మరియు పగిడిపల్లి శ్రీనివాస్ తెలిపారు.మున్సిపల్




అధికారులు వెంటనే స్పందించి విగ్రహాల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు రాబోయే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మహనీయుల పట్ల గౌరవాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని 7వ బ్లాక్ సభ్యులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ డీఈ లలిత ముఖ్య అతిథిగా హాజరుకాగా, కీసర హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ అనురాధ గౌరవ అతిథిగా విచ్చేశారు.ఈ సంద ర్భంగా 7వ బ్లాక్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా డీఈ లలిత విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా బ్లాక్‌కు సంబంధించిన విద్యుత్ వైరింగ్ సమస్యలను పరిష్కరించడంలోనూ, పార్కింగ్ ప్రాంతంలో నీరు నిల్వ ఉండకుండా మోటార్ల ఏర్పాటు వంటి పనులను శాఖ తరపున దగ్గరుండి చేయించారని సభ్యులకు వివరించారు. అదేవిధంగా హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అనురాధ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పొదుపు సంఘాల ఏర్పాటుకు, ఉపాధి అవకాశాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రెసిడెంట్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మహిళలకు మ్యూజికల్ చైర్స్ వంటి వివిధ క్రీడలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన వారికి డీఈ లలిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 7వ బ్లాక్ కమిటీ సభ్యులు



కె. రేణుక, కె. స్వప్న, బి. విజయలక్ష్మి, జి. నవనీత, రెహానా ఖాతూన్, టి. మణి, మాలతి, అనిత, పి. సునీత, అఫ్రీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కమిటీ వాళ్లు ప్రమాణస్వీకారం

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

దత్తాత్రేయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కమిటీ వాళ్లు ప్రమాణస్వీకారం చేయడం జరిగినది. కాలనీ ప్రెసిడెంట్ బుక్క నాగభూషణం , వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా కుమ్మరి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల కృపాకర్ గౌడ్ . మరియు టోటల్ పానెల్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అండ్ మెంబర్స్.మా ఈ కొత్త కమిటీని ఎన్నుకున్న దత్తాత్రేయ కాలనీ వాసులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ దత్తాత్రేయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తరపునుంచి కాలనీ వాసులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కాలనీవాసులు మా మీద పెట్టుకున్న నమ్మకానికి అంతే బాధ్యతతో మేము చెప్పిన ప్రతి పని కాలనీలో సీసీ కెమెరాలు పెట్టించడం కానీ, ఇంటి నెంబర్లతో కూడిన రోడ్డు నెంబర్ల పలకలు పెట్టించడం కానీ, దత్తాత్రేయ కాలనీ యజమానుల ఆడపడుచు పెళ్లికి సాయిబాబా ఫంక్షన్ హాల్ ఉచితంగా ఇవ్వడం కానీ,మహిళలకు కమ్యూనిటీ హాల్ కట్టించడం కానీ,అన్ని పనులు కూడా ఈ రెండు సంవత్సరాల్లో మీ అందరి సహాయ సహకారాలతో అలాగే గవర్న మెంట్ సహాయ సహకారాలతో అధికా రులతో సమన్వయం చేసుకొని అన్ని



పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామని దత్తాత్రేయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తెలియజేశారు.

# పార్టీలకు అతీతంగా తాండూరు పట్టణ అభివృద్ధి

### - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, మార్చి 9 నీలగిరి వార్త :**

పార్టీలకు అతీతంగా తాండూరు పట్టణ అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూర్ మున్సిపల్ తొలి సమావేశంలో 13 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో చైర్పర్సన్ పట్లోళ్ల నీరజ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహిం చారు. తాండూర్ పట్టణ సుందరీకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ ( అర్బన్ )2.0 కింద వాల్ పెయింటింగ్, అవేర్నెస్ ప్రోగ్రాం వంటి పనులు చేపట్టడానికి గాను రూ. 8 లక్షల70,585 లను కేటాయించారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారించేందుకు 11 పనుల కింద రూ 55 లక్షలను కేటాయించారు. జెసిబి మరమ్మత్తులు మరియు విడిభాగాల సేకరణ కోసం రూ. 4 లక్షల 86 వేలు, రూ 3 లక్షలు వీధిదీపాలం మరమ్మతు కోసం హైడ్రాలిక్ క్రేన్ సాయము, ఇతర పనుల కోసం చెల్లింపులు చేసేందుకు కౌన్సిల్ తీర్మానించారు. పారిశుధ్య నిర్వహణ వాహనాలను, ఇతర సామాగ్రిని బహిరంగ వేలం నిర్వహించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. టెండర్ ప్రక్రియ ద్వారా వెహికల్ మౌంటెడ్ హైడ్రాలిక క్రేన్ కొనుగోలు కోసం అంచనారూ. 55 లక్షలు సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదం



తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా మార్చుదామని అన్నారు. కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. పట్టణాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి పరుస్తామని ఆయన వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన కోసం అవసరమైన నిధులు కేటాయిస్తామని చెప్పారు. మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తాండూరు పట్టణ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి,డి. ఈ. ఈ ఎస్. మణిపాల్, ఏఈలు కాజా హుస్సేన్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న

### - మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్లో గల శ్రీశ్రీశ్రీ గొల్ల కెతమ్మ బలిజ మేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా లిమాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ గారిని శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు!ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి ప్రేమ్, ఉదయ్, మరియ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# గిరి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య శిబిరం

## - శిబిరం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్యులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్థానిక ప్రజలు గిరి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని 6 వ వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని గిరి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం నాడు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు కంటి సమస్య లు, దంత సమస్యలు, మోకాళ్ల నొప్పులు, స్త్రీ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ,గైనకాలజి, జనరల్ ఆరోగ్య సమస్యల చికిత్స కోసం సూర్యాపేట జనరల్ ఆసుపత్రి కి చెందిన వైద్యులు డాక్టర్ క్రాంతి , డాక్టర్ వెంకటేష్ , డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ శ్రీకాంత్, లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చి వైద్య చికిత్స పొందాలని అన్నారు. గిరి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ డిఎంహెచ్ వో ఆదేశాల మేరకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని ఈ శిబరంలో సూర్యాపేట జనరల్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి పరీక్షలు, గైనకాలజికి సంబంధించిన వైద్యులు చిన్నపిల్లల వైద్యులు విచ్చేశారని, ఆసుపత్రి పరిధిలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో పేషంట్లను పరీక్షించి అవసరమైన రోగ నిర్ధారణ




పరిక్షలతో పాటు వారికి మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన పేషంట్లకు బీపీ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రమణ, ఏకస్వామి సూపర్ వైజర్ లు, నర్సింగ్ సిబ్బంది భాగ్యలక్ష్మి, భార్గవి, మధు, ఎఎన్ ఎమ్ లు విజయ, సువర్ణ, తిరుపతమ్మ, సుశీల, కవిత , శాంత హాస్పిటల్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్
- ఈడెన్ ప్లాజా వేదికగా ఘనంగా ఇఫ్తార్ విందు
- హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఈడెన్ ప్లాజాలో ఈడెన్ ప్లాజా యాజమాన్యం నిర్వహించిన ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, షాద్ నగర్ ఏసీపీ లక్మి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, తహశీల్దార్ నాగయ్య, పట్టణ సీఐ.సీతారాం, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మహ్మద్ ఇబ్రహీం సాధిక్ బాయ్,సర్వర్ పాషా, పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), అన్వర్,తదితరులు పాల్గొన్నారు..



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ అరుణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశు ధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపు




నిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారికి విశేష సంఖ్యలో అభిషేక అర్చనలు

- అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ కనకదుర్గ సేవా సమాజం భక్తులకు విజ్ఞప్తి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని స్వయం వ్యక్త శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఫాల్గుణ మాస బహుళ సప్తమి రోజున 10వ,తేదీన మంగళవారం అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవం జరిగిన సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ కనకదుర్గ అమ్మవారి సేవా సమాజం వారిచే నిర్వహించబడతాయని సమాజం కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆరు గంటలకు అమ్మవారికి వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములచే వంచనాక్తాలతో,వంచామృతాలతో, అభిషేకం,విశేష అర్చన, నివేదన, మహా మంగళ నీరాజన మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వినియోగం జరుగుతాయని, సాయంత్రం 6 గంటలకు శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం,తదుపరి సహస్ర పుష్పాలతో సహస్ర నామార్చన,అత్యంత గుర్తింపు పొందిన శ్రీ అన్నమయ్య భక్త భజన మండలి వారిచే భక్తి భజన కార్యక్రమం, గుడి సేవ,సాయంకాల నివేదన,మహా నీరాజన మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వినియోగములు జరుగుతాయని,విశేష సంఖ్యలో భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారి సేవా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని సేవించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ కనకదుర్గ సేవా సమాజం ఒక ప్రకటనలో తెలిపారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన

**నీలగిరి వార్త గరిడేపల్లి**

గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, గరిడేపల్లి ూ× చలికంటి నరేష్ ,మండల కేంద్రం లోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది యస్ ఐ. చలికంటి నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతాూవీ కార్డ్ వివరాలు, ూవివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో




బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీ పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి, వైస్ ప్రిన్సిపల్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ కానిస్టేబుల్ రవీందర్, ప్రశాంత్, హోమ్ గార్డ్ మురళి చారి, శేఖర్ కళాబృందం ఇంచార్జి యల్లన్న ,సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ,గురులింగంనాగార్జున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అతిథి గృహానికి శంకుస్థాపన

- ముఖ్య అతిథిగా పాల్గొన్న నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సోమవారం సూర్యాపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారులు మరియు భవనముల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా 10 కోట్లతో నిర్మించనున్న రోడ్లు, భవనముల అతిథి గృహం (గెస్ట్ హౌస్) ను రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ సీతారామయ్య, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# షాద్‌నగర్‌లో ఉత్సాహంగా '5కే రన్'..

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- హాజరైన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు, అధికారులు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 ప్రణాళిక కార్యాచరణలో భాగంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో 5కే రన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి పరుగును ప్రారంభించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ 5కే రన్, షాద్‌నగర్ ముఖ్య కూడలి వరకు సాగింది. ఆరోగ్య అవగాహన, ప్రభుత్వ లక్ష్యాల సాధన ధ్యేయంగా సాగిన ఈ పరుగులో విద్యార్థులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మార్గమధ్యలో యువత ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పరుగును కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికల్లో ప్రజలను, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు




వివరించాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సెల్ ఫోన్ల నియంత్రణ: కర్ణాటక తరహా జీవో తెలంగాణలోనూ అవసరం

- సామాజిక కార్యకర్త నీల రవీందర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్:**



కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లల మానసిక ఆరోగ్యం మరియు విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెల్ ఫోన్ల వాడకంపై తెచ్చిన నిబంధనలు అభినందనీయమని సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నేటి డిజిటల్ యుగంలో పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలై శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివిధ రకాల యాప్‌లు మరియు ఆన్‌లైన్ గేమ్స్‌కు ఆకర్షితులై, సమయాన్ని వృధా చేసుకోవడమే కాకుండా మానసిక ఒత్తిడికి గురవుతూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన వివరించారు.ఇదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా తక్షణమే స్పందించి, రాష్ట్రంలోని పదహారేళ్ల లోపు పిల్లల రక్షణ కోసం ప్రత్యేక మార్గదర్శకాలు లేదా జీవోను తీసుకురావాలని ఆయన కోరారు. ఇది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## చిల్లంచర్ల వరలక్ష్మి ఆశయ సాధనకు కృషి చేయాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

- భర్తఅడుగుజాడలో తోడై నడిచిన వీర వనిత కామ్రేడ్ చిల్లంచర్ల వరలక్ష్మి

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త:**

**మార్చి 09**

మునగాల:తెలంగాణసాయుధ రైతాంగ పోరాటయోధుడు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మి ఆశయసాధన కోసం వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన చిల్లం చర్ల వరలక్ష్మి సంతాప సభకు ఆయన ముఖ్యఅతిథిగాహాజరై మాట్లాడారు, మొదటగా సిపిఐ పార్టీ మరియు వివిధ రాజకీయ పార్టీలు నాయకులు కార్యకర్తలు చిల్లంచర్ల వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆమెమృతికి సంతాప సూచికగా రెండు నిమిషాలు మౌనంపాటించారు, అనంతరం నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, చిల్లంచర్ల వరలక్ష్మి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటుఅని,ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆమె ఎల్లప్పుడూ భర్త అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిదాయక పాత్ర పోషిస్తూ వెన్నుదన్నుగా నిలిచారన్నారు, వరలక్ష్మమ్మ ఉన్నత కుటుంబంలో పుట్టిన మహిళగా ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ పైన పార్టీ సిద్ధాంతం పైన ఎనలేని అభిమానం చూపించేదని,తన భర్త ప్రజా పోరాటాలకు పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయిస్తూ తీరిక లేకుండా గడుపుతున్న పరిస్థితుల్లో కుటుంబ బాధ్యతల్ని ఆమె నిర్వర్తిస్తూ తనకున్న 9 మంది పిల్లల్ని పెంచి పోషించే బాధ్యతను భుజాన వేసుకున్నదని ఆయన అన్నారు,నేటితరం మహిళలకు వరలక్ష్మమ్మ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, ప్రజా ఉద్యమాల పట్ల ఆమెకున్న అంకితభావం, సేవా గుణం ఆమెను ప్రజలకు చేరువచేసిందని ఆయన అన్నారు,ఆమె సహకారం వల్లనే మునగాల పరగణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఆనాడు విస్తరించగలిగిందని ఆయన తెలిపారు, ఆమె ఆశయాలని సాధించడమే ఆమెకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయనతెలిపారు,ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులునంద్యాల రామిరెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, పైడిమరి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య మునగాల గ్రామఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సత్తిబాబు, కోల ఉపేందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, సిపిఎంపార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఐ పార్టీ నాయకులు సిహెచ్ సీతారాం, మామిడి చిన్న రాములు, రాఘవరెడ్డి, వరలక్ష్మి కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండసత్యనారాయణ, గిరిబాబు, వివిధరాజకీయ పార్టీల నాయకులు







కార్యకర్తలు, ఆర్యవైశ్య ప్రముఖులు అర్వపల్లి శంకర్, ఓరుగంటి రవి, ఎల్వీ ప్రసాద్ ,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతాప సభకు హాజరైన పేద మహిళలకు వరలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు చీరల పంపిణీ చేశారు,

## మెడికల్ విద్యార్థినికి ఆర్థిక సాయం

- వైద్య రంగంలో రాణించి ప్రజలకు సేవ చేయాలి:
- ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ : భాస్కర్

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 9:**

మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన కట్టెల మల్లేష్ కుమార్తె నాగలక్ష్మి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎస్వీఎస్ మెడికల్ కాలేజీలో డెంటల్ రెండో సంవత్సరం చదువుతున్న... ఫీజు చెల్లింపులో ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని స్థానికులతో తెలుసుకున్న ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్పర్సన్ ఈ ఎల్ వి భాస్కర్ సోమవారం ఆర్దిక సహాయంగా 20,000 వేల నగదును అందజేశారు. వైద్య రంగంలో ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా ఆర్దికంగా ఆదుకుంటామని తెలిపారు. మెడికల్ విద్యార్థులు వైద్య రంగంలో రాణించి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.



## చింతల తండాలో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన

**పీఏపల్లి దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా పీఏ పల్లి మండల పరిధిలోని చింతల తండా గ్రామంలో సోమవారం నూతన రోడ్డు నిర్మాణ పనులకు అత్యంత వైభవంగా శంకుస్థాపన చేశారు. గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఈ రహదారి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రామావత్ శారద రఘు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో రహదారుల పాత్ర కీలకమని, ఈ నూతన రోడ్డు నిర్మాణంతో తండా వాసుల రవాణా కష్టాలు తీరతాయని పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:సర్పంచ్: రామావత్ శారద (రఘు),ఉప సర్పంచ్: రామావత్ లాలు,మాజీ ఎంపిటిసి: సుజాత హనుమ నాయక్,మాజీ సర్పంచ్: శ్రీను నాయక్, వార్డ్ మెంబర్లు: రామావత్ శారద రాంబాబు, సరోజ దశ్రు,పంచాయతీ కార్యదర్శి: గణేష్,మోత్య, నాగేష్, హనుమ,




సేవు, లచ్చు, లచ్య, రంగా, బావోజి, బిచ్చా, సుర, శంకర్, డప్పు శ్రీను, వరియా మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సర్పంచ్ ను సన్మానించిన లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం ప్రజా ఆశీర్వాదం పొంది సర్పంచిగా గెల్పొందిన ఎల్లంకి గ్రామ సర్పంచ్ ఇడం రాధా శ్రీనివాసులను దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు సోమవారం శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ పదవి కాదని బాధ్యత అని ప్రజల విశ్వాసాలను చురగొని మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సభ్యుడు చేపూరి భీష్మ కావ్యల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ లయన్ ఇడం రాములు ఆధ్వర్యంలో ఆదివారం దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఎం జె ఎఫ్ డి సి గాజుల రాజేష్ శ్రీరామదాసు శ్రీనివాస చారి, సైతం శాలువాతో సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర సెక్రెటరీ మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, శ్రీరామదాసు శ్రీనివాస చారి,డాక్టర్ పి జె శ్యాంసన్, చేరిపల్లి యల్లయ్య, చేపూరి మధు,ముసిని అంజన్ తదితరులు పాల్గొన్నారు.




## దొంగతన నిందితుడు అరెస్ట్

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండ భీమనపల్లి లో ఇటీవల దొంగతనానికి పాల్పడి బంగారం నగదు ను దొంగలించిన ఎండి. మహబూబ్ పాషా ను అరెస్ట్ చేసినట్లు సీఐ వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కొండ భీమన పల్లి గ్రామంలో తాళం వేసిన ఇంటిలో నగదు బంగారం దొంగలించినట్లు తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి తప్పించుకొని పారిపోతుండగా పట్టుబడి నట్లు ఆయన తెలిపారు.




## మహిళలకు ఘనంగా సన్మానం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, భరత్ చంద్ర**

మహిళా దినోత్సవము పురస్కరించుకుని సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా వార్డు సభ్యులను, గ్రామపంచాయతీ కార్మికులను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్ ఆధ్వర్యంలో మహిళలకు శాలువా కప్పి సన్మానించారు. సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ.. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూ సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షఫీ, నాయకులు ఆనంద్, వెంకటేశం, శంకరయ్య, జగన్, శ్రీనివాస్, పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.




## సెక్యులరిజానికి కేరాఫ్ చిరునామా కాంగ్రెస్ పార్టీ

- ఢిల్లీ నుండి గల్లీ వరకు ముస్లింలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనే
- సర్వమతాలను సమానంగా చూస్తాం - ముస్లింల రక్షణతో పాటు
- సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి





**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఢిల్లీ నుండి గల్లీ వరకు ముస్లింలకు అండగా నిలబడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశంలో సర్వమతాలను సమానంగా చూస్తూ వారి వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కుడా కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు సర్వోత్తం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదితా లక్షాది ,వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్ లు , పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సెక్యులరిజానికి పెద్ద పీట వేస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నన్నారు.లోకసభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ మొదలు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వరకు ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఆయన చెప్పారు.ఒక్క మాటలో చెప్పాలి అంటే సెక్యులరిజానికి కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ చిరునామాగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు.ముస్లింల రక్షణతో పాటు వారి వారి అభివృద్ధితో పాటు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు పెద్ద పీట వేశాయని ఆయన గుర్తుచేశారు.ముస్లింలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొనడడం ఆనంద దాయకంగా ఉందన్నారు.సూర్యాపేట లో ముస్లింల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా మంత్రిగా నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో షాధిఖాన, కమ్యూనిటి హాల్, ఖబరస్తాన్ వంటి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

- ఐసీడీసిఎస్ అధికారిణి వేల్పుల
- జర్నలిజంలో మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 9:**

స్థానిక ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్ హెచ్ 2843) మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజం లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీసిఎస్ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి జీవితంలో కూడా మహిళలు ముందంజలో నిలవడం సమాజానికి ఆదర్శమని అన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే పురుషుల కోసం సహకార ఎంతో అవసరమని అన్నారు. నా భర్త సహకారమే నా ఈ విజయ రహస్యం తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడి మీ ముందు మాట్లాడుతున్నాను, అంటే దానికి నా భర్త అందించిన పూర్తి సహకారమే నా విజయానికి కారణమని విజేత భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను చేరుకోవాలంటే భర్తతో వెన్నుదన్నుగా నిలిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత మాటల్లోనే కాకుండా కార్యరూపంలో కనిపించాలన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలను కొనియాడుతూ,



క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ లు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో మహిళా విలేకరులు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్ ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణి రమాదేవి, న్యాయవాది శృతి, ఏఎస్ఐ పి లక్ష్మి,విలేకరి నవజీవన ప్రియ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్రావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి భద్రయ్య, జిల్లెల మహేష్, యాంకర్ నాయిని స్వాతి, యాంకర్ హర్షిక, యాంకర్ రేష్మ, అంతోటి నాగమణి, గౌరవరపు సునీత తదితరులతో పాటు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త**

సోమవారం సుశీల్ గార్డెన్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు గేమ్స్ ఏర్పాటు చేసుకొని అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 800 మంది వరకు విచ్చేసి అనేక రకాల ఆట పాటలు ఆడి పాడారు సాంస్కృతిక పాల్గొని పాల్గొని గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా విభాగం అధ్యక్షురాలు కళావతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి . కార్పొరేటర్. గంధకల్పన జిల్లా మాసవాధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి వంగవీటి అశోక్ పాల్గొని ప్రసంగిస్తూ వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్య మహాసభ అన్ని విభాగాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అనేక సోషల్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అన్ని వర్గాల ప్రజల కోసం కూడా నిరంతరం కృషి చేస్తున్న సంఘానికి అభినందనలు తెలియజేశారు సుమారు అన్ని పోటీలలో పాల్గొన్న 200 మందికి సారీస్ గిఫ్టులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు కోశాధికారి గంద శ్రీనివాస్ గుప్తా గందే నవీన్ . జిల్లా ఉపాధ్యక్షుడు అల్లడి వీరభద్రయ్య . ఓలం సదాశివుడు శ్రీనివాస్ . యాద రవికుమార్ మహిళా విభాగం అధ్యక్షురాలు గార్లపాటి శ్రీలత కోశాధికారి



రాజమణి సుప్రియ ధనలక్ష్మి సంపూర్ణ సుజాత ప్రణీత వనజ రజిత అనసూయ లతోపాటు 800 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన . ప్రతి ఒక్కరికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక నజర్

- బీజేపీతోనే నగరాభివృద్ధి.
- వరంగల్ కు భారీగా నిధులు కేటాయిస్తున్న ప్రధాని.
- అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి నిధులు కేటాయించడం అభినందనీయం.
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.- వరంగల్ మునిసిపల్ కార్యాలయం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణ లో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడం తో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద క్షీరాభిషేకం చేశారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద 5257.20 కోట్లతో చేపట్టే పనులకు పాలనా పరమైన అనుమతి మంజూరు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. కేంద్రం భారీగా నిధులు ఇస్తున్న ఖర్చు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారని పేర్కొన్నారు.గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గంట రవికుమార్ అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం.., తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని ఇప్పటికే స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసింది లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఇచ్చే హామీలు తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న దాఖలు లేవని దుయ్యబట్టారు. కేంద్రం నిధులు ఇస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని



విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటివరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని స్పష్టం చేశారు. వరంగల్లో బిజెపి ఎమ్మెల్యే కానీ ఎంపీ అభ్యర్థి లేకపోయినా కూడా కేంద్రం నిధులు ఇస్తుందని.అదే అధికారంలో ఉంటే ఇంకేం నిధులు వస్తాయని గంట రవికుమార్ అన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ప్రత్యేక వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, బిజెపి కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్, బైరి నాగరాజు జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగాదేవి పల్లి జాతీయ ఆదర్శ గ్రామ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన





- కూసం రాజమౌళి మృతి తీరని లోటు.
- కూసం రాజమౌళి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ ఆదర్శ గ్రామం అయిన గంగాదేవి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి గారు నిన్న గుండెపోటుతో మృతిచెందగా వారి భౌతిక కాయానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాదేవిపల్లి గ్రామం దేశంలోనే అత్యుత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందడంలో కూసం రాజమౌళి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. గ్రామ అభివృద్ధి,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.రాజమౌళి మరణం తనకు వ్యక్తిగతంగా మంచి తోడును కోల్పోయినట్లుగా ఉందని, నియోజకవర్గానికి వారి మరణం తీరని లోటని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రాజమౌళి మరణం తనకు వ్యక్తిగతంగా మంచి తోడును కోల్పోయినట్లుగా ఉందని, నియోజకవర్గానికి వారి మరణం తీరని లోటని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# మిలియన్ మార్చ్ కు అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో తెలంగాణ అమరువీరుల ను స్మరించు కునేందుకు మంగళవారం హైద్రాబాద్ లో తలపెట్టిన చలో గన్పార్క్ ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల జీఏసీ జిల్లా అధ్యక్షుడు చూడాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం గ్రేట్ మిలియన్ మార్చ్ కే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మిలియన్ మార్స్ లో గ్రామా గ్రామానా పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. గ్రేట్ మిలియన్ మార్చ్ విజయవంతం వేసి తెలంగాణ అమరవీరుల ను స్మరించుకుందామని పేర్కొన్నారు. తెలంగాణ హక్కుల దినంగా పాటించేందుకు ప్రతీ ఉద్యమకారులు అమరువీరుల స్థూపం వద్ద కు తరలిరావాలని కోరారు.ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు తీగ రాములు, మందడి వెంకటేశ్వరరావు, జీ.అంజి, ఎస్.యాకయ్య, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు..



# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై ఎస్సై సంతోష్ అవగాహన

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణపై ఎస్సై సంతోష్ అవగాహన కల్పించారు. సాంకేతికతను జాగ్రత్తగా వాడాలని, వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదవాలని సూచించారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ముఖాముఖి ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసారు.



# సంగెం, గీసుకొండ మండలాల కార్యవర్గ నియామక ప్రతిపాదనల్లో పాల్గొన్న

- వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లాలోని సంగెం, గీసుకొండ మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కార్యవర్గ నియామక ప్రతిపాదనల కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ అయూబ్ మహమ్మద్ గారు, పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి మండల, గ్రామ కమిటీల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.పార్టీ కార్యకర్తల అంకితభావం, కృషితోనే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల, గ్రామ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# దేశభక్తి దైవభక్తి ప్రదర్శించిన కాశీ విశ్వేశ్వర స్వామి వారి భక్తులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సోమవారం భారతదేశాన్ని విశ్వవిజేతగా నిలిపిన విశ్వనాథుడైన ఆ బోలా శంకరుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ స్వామివారి సన్నిధిలో అర్చక స్వాములు రుద్రహోమాన్ని నిర్వహించారు. పార్వతీ పతయే హర హర మహాదేవ అంటూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు దేశ క్షేమానికి లోక క్షేమానికి ఈ హోమాన్ని నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో తరుణ్ శర్మ ఫణి శర్మ మొదలగువారు పాల్గొన్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకారపు హరీష్ స్వాతి దంపతులు భక్తులు సాగర్ విజయ కిరణ్మయి ఉమారాణి శివరాజ్ నాగరాజు దీప్తి మొదలగు వారు పాల్గొన్నారు. రుద్ర హోమం తర్వాత భక్తులకి తీర్థప్రసాదాలు అన్నప్రసాద వితరణ జరిగింది ఆలయ ఈవో పి కిషన్ రావు వీరన్న సాగర్ భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కాకుండా సౌకర్యాలు సమకూర్చారు.



# రంజాన్ పండుగ ఏర్పాట్లపై అధికారులు ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించిన

## - ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయంలో రంజాన్ పండుగ ఏర్పాట్లపై అధికారులు ముస్లిం పెద్దలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ముస్లిం సోదరుల రంజాన్ పండుగకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.రంజాన్ పండుగ సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని కోరారు.



# కల్తీ వ్యాపారులపై పీడీ యాక్ట్ పెట్టాలి

## - రాజనాల శ్రీహరి డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



రోజురోజుకూ పెరుగుతున్న కల్తీ దందాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని గ్రేటస్త్రర్ వరంగల్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. కల్తీ చేసే వారు ఎంతటి వారైనా వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.కల్తీ చేసే వారిని పట్టుకుని డబ్బులు తీసుకుని వారిని విడుదల చేసే అధికారులు ఉన్నా, అలాగే ఎంతటి రాజకీయ నాయకులైనా వారి ప్రమేయం ఉన్నా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రస్తుతం చిన్న చిన్న దుకాణాల దగ్గర నుంచి పాలు, టీ పొడి, అల్లం పేస్ట్, వెల్లుల్లి పేస్ట్, వంట నూనెతో పాటు అనేక నిత్యావసర వస్తువుల్లో కల్తీ జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రజలు రోజూ వాడే కొన్ని మందుల్లో కూడా కల్తీ జరుగుతోందని సమాచారం వస్తోందని పేర్కొన్నారు.ఇలాంటి కల్తీ వస్తువులను తయారు చేసే కేంద్రాలు కూడా అనేకం ఉన్నాయని, వాటిని వెంటనే గుర్తించి నియంత్రించకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ప్రస్తుతం ప్రజలను బాధిస్తున్న క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా ఇలాంటి కల్తీ ఆహార పదార్థాల వల్లే వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారని ఆయన తెలిపారు.అందుకే వెంటనే ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్లో ఉన్నతాధికారులను నియమించి, కల్తీ వ్యాపారం చేసే వారందరినీ పట్టుకుని వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని రాజనాల శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యం చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నేటి నుంచి మలకపల్లి పి.హెచ్.సి పరిధిలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి



తాళ్లపూడి గర్భాశయ క్యాన్సర్ నివారణకు గాను తాళ్లపూడి మండలం మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ నెల 10వ తేదీ (మంగళవారం) నుండి బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వైద్యాధికారిణి డాక్టర్ పి. అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం 14 సంవత్సరాల వయస్సు గల (అనగా ప్రస్తుతం 15వ ఏట ఉన్న) బాలికలకు ఈ టీకా వేయడం జరుగుతుందని ఇది సింగిల్ డోస్ (ఒక్కసారి మాత్రమే) ఇచ్చే వ్యాక్సిన్ అని తెలిపారు. ఈ వాక్సిన్ కొరకు మలకపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 161 మంది అర్హులైన బాలికలను గుర్తించడం జరిగింది, వారందరికీ ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుంది. గర్భాశయ క్యాన్సర్ అనేది నివారించదగిన వ్యాధి. ఈ టీకా తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించవచ్చు, కనుక గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ టీకా ఎంతో కీలకమని, అర్హులైన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని ఆమె కోరారు.

# అధ్యాపకులకు నిరంతర అభ్యాసం అవసరం

## - కేయూ వీసీ ప్రొ. ప్రతాపరెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆధునిక సాంకేతిక పరిణామాలతో ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యా రంగం కూడా విస్తృత మార్పులను అనుభవిస్తున్నదని, అలాంటి పరిస్థితుల్లో అధ్యాపకులు తమ బోధనా, పరిశోధనా విధానాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవడం అవసరమని కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి తెలిపారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక పరిణామాలను అవగాహన చేసుకొని ప్రపంచ స్థాయి పోటీలో నిలవాలంటే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకునే దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "బోధనా విధానాలు, ప్రయోగశాల నిర్వహణలో గ్రీన్ సస్టైనబుల్ కెమిస్ట్రీ ఆవిష్కరణలు" అనే అంశంపై నిర్వహిస్తున్న 5 రోజుల ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో అమలవుతున్న జాతీయ విద్యా విధానం2020 లక్ష్యాలను సాధించాలంటే అధ్యాపకులు తమ బోధనలో నూతనతను తీసుకురావాల్సిన అవసరం ఉందని వివరించారు.

ఈ కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేసిన అకాడమీ ఆఫ్ సైన్స్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఉన్నత విద్యా వ్యవస్థలో కొత్త బోధనా పద్ధతులు ప్రవేశిస్తున్నాయని తెలిపారు. డిగ్రీ, పీజీ స్థాయిలో బోధన నిర్వహిస్తున్న అధ్యాపకులకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడంలో దోహదపడతాయని అన్నారు.తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ట్రెజరర్ ప్రొఫెసర్ ఎస్.ఎం. రెడ్డి కూడా శాస్త్ర విజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అధ్యాపకులు తాజా పరిణామాలను తెలుసుకుంటూ



బోధనలో కొత్త పద్ధతులను అనుసరించాలని సూచించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ 5 రోజులపాటు జరిగే ఈ ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమంలో ఆధునిక బోధనా పద్ధతులు, డిజిటల్ సాంకేతిక వినియోగం, పరిశోధనా దృక్పథం అభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు ఉపన్యాసాలు ఇస్తారని తెలిపారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ హనుమంతు, ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, రసాయన శాస్త్ర విభాగం పూర్వాచార్యులు శ్రీహరి, జగన్నాథ స్వామి, ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష సన్నద్ధత పై అవగాహన

## - మండలం లోని 287 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణి

అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 9,

నిలగిరి వార్త న్యూస్:-

అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలపరిధిలో తొలి అడుగు ఫౌండేషన్ మరియు మండల విద్యాశాధికారి ఉండేటి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో మండలం లోని పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష సంసిద్ధత కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది, మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎర్రగుంట, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల బాలురు, తెలంగాణ గిరిజన అభివృద్ధి సంక్షేమ బాలికల పాఠశాల, మరియు కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి విద్యా సంస్థలలో చదువుతున్న 287 మంది విద్యార్థులకు పరీక్షల భయాన్ని దూరం చేస్తూ, మానసికంగా, శారీరకంగా ఎలా సిద్ధం కావాలో వివరించారు,ప్రముఖ సైకాలిజిస్ట్ సుప్రియ మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, మొబైల్ ఫోన్ ను ఒక నెల రోజుల పాటు పక్కన పెట్టాలని చెప్పారు,మోటివేషనల్ స్పీకర్ సునీత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక గోల్ ను సెట్ చేసుకొని ఆ లక్ష్యం దిశగా పయనించాలని తెలియజేశారు, పదవ తరగతి అనంతరం ఏ కోర్స్ లో




జాయిన్ అవ్వాలో కూడా అవగాహన కల్పించారు, అనంతరం 287 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను, స్కెలు, పెన్నులను అందజేశారు. సైకాలజిస్ట్ సుప్రియ కొత్త పల్లి, స్పీకర్ సునీత సి. హెచ్, తొలి అడుగు ఫౌండేషన్ సభ్యులు సౌజన్య స్వాతి, గోపాల్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 9:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. వెలుగుమట్ల భూదాన్ భూములకు చెందిన సిరికొండ కళ్యాణి తన ఇల్లు కూల్చేశారని, తనకు ప్రభుత్వం తరపున అందించే సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలంలో సారధి నగర్ కు చెందిన గాలి నాగేశ్వరమ్మ తాము గత 40 సంవత్సరాలుగా నివసిస్తున్న ఇంటిని రోడ్డు విస్తరణలో తొలగించాలని చూస్తున్నారని, తమకు ఆర్థిక సహాయం చేసి, మరోచోట ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధ రావు గ్రామంలో రైతులు పండించిన మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు ఖమ్మం నగరానికి చెందిన దళిత వర్గీయులు గత ప్రభుత్వంలో 320 మంది లబ్ధిదారులకు దళిత బంధు నిధులు మంజూరి అయి ఉన్నాయని, వాటిని తమకు మంజూరు చేసి యూనిట్లు ఏర్పాటుకు



సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కు రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా

## - మహిళా పారిశుద్ధ కార్మికులను సన్మానించిన స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా మహానగర పాలక సంస్థ యొక్క విధులను సక్రమంగా నెరవేర్చడానికి పారిశుద్ధ పనులు చేపడుతున్న కార్మికుల సేవలను మర్చిపోలేమని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డివిజన్లోని ఎస్కే గౌడ్ కళాభవనంలో ఉత్తమ కార్మికులను గుర్తించి వారిని కార్పోరేటర్ మరుపల్ల రవి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు ప్రతి దినం పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం కొన్ని ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లిన తమ ప్రాణాలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిసిన తమ వి ధులను సక్రమంగా నిర్వహించే వారి యొక్క సేవలను మర్చిపోకుండా పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు డివిజన్లోని ఉర్సు ప్రతాప్ నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబం లో పుట్టిన కంచ సముతను కార్పొరేటర్ మరుపల్ల రవి శాలువా కప్పి సన్మానించినారు కంచ సమత చేనేత రంగంలో తనదైన నైపుణ్యంతో తివాచీలపై వివిధ రంగులతో వివిధ రూపాలు కనబరిచినందుల కు గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ సంస్థ ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు లభించిందని అలాగే సిసిటి సంస్థ జస్టిరామయ్య జ్ఞాపకార్థం తెలంగాణ రాష్ట్ర స్థాయి అవార్డును అందజేసినా రని అటువంటి వారిని



ప్రభుత్వం ప్రోత్సహించి వారి జీవనోపాధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని మరుపల్ల రవి కోరినారు ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్ మరుపల్ల గౌతం శెట్టి మోహన్ ఎండి వహీదా గుళ్ళపల్లి కర్ణ సమీనా ఫర్హానా కుండె రాజు చీర రమేష్ గోనె మధు బొట్ల మహేష్ జవాన్లు కృష్ణ ఆదాం లు ఉన్నారు.

# పురపాలక సంఘ కమ్యూనిటీ హాల్‌ను

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

**- సిరిసిల్ల పట్టణంలోని 5 వ వార్డులో నిర్మించిన పురపాలక సంఘ కమ్యూనిటీ హాల్ ప్రారంభం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిసిల్ల పట్టణంలోని 5 వ వార్డులో నిర్మించిన పురపాలక సంఘ కమ్యూనిటీ హాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. సిరిసిల్లలోనే కాదు ఇలాంటి కమ్యూనిటీ భవనాలు కేసీఆర్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మాండంగా కట్టుకున్నాం సిరిసిల్లలో ప్రతి వార్డుకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం కొన్ని చిక్కులు చికాకులు పెట్టిన మళ్లీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించుకున్నాం మన మీద కోపంతోనో సిరిసిల్ల మీద కోపంతోనో సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మున్సిపల్ మంత్రిగా 44 కోట్లు మంజూరు చేస్తే ఆ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. నేను ప్రభుత్వం మీద విమర్శలు చేయడం లేదు. ప్రజల మనసు దోచుకోవాలంటే అభివృద్ధి కోసం నేను 40 కోట్లు ఇస్తే మీరు 80 కోట్లు ఇవ్వాలి నేను 40 కోట్ల పనులు చేస్తే నువ్వు రెండింతలు పనులు చేయాలి నేను ఒక మంచి పని చేస్తే నువ్వు రెండు మంచి పనులు చేయాలి. నిధులను రద్దు చేస్తే ప్రజలను ఇబ్బంది పెట్టినట్లు అవుతుంది. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మాండంగా గెలిపించిర్రు కెసిఆర్ హయాంలో చేసిన



అభివృద్ధికి ప్రజలు మున్సిపల్ పీఠాన్ని కట్టపెట్టారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం.

# ఆడది అబల కాదు సబల అని నిరూపిస్తున్న నేటితరం మహిళలు

**- ఓమహిళా నీకో వందనం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కుని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ఆదివారం రోజున స్థానిక మహిళ ఎస్.ఐ మాలోత్ లత, కానిస్టేబుల్ రేణుక, ఇంజనీర్ బుడెంగారి పవన, అడ్వకేట్ నాయిమా నాసారి, డాక్టర్ పద్మాలత, సోషల్ వర్కర్ ఉపాధ్యాయుల కరుణ, రాజన్న ఆలయ ఉద్యోగిని మమత, పారిశుద్ధ్య సిబ్బంది లక్ష్మిని ట్రస్టు సభ్యులు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఎస్.ఐ మాలోత్ లత మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు మా పోలీసు డిపార్ట్మెంట్ మహిళలను మరియు ఇతర విభాగాల్లో సేవలు అందిస్తున్న వారిని సన్మానించడం మాకు ఆనందంగా ఉందని, అలాగే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఈరోజుల్లో ఎంతో కష్టపడిచదివి పలు రంగాల్లో ఉన్నత పదవులలో ఉన్నారని, స్త్రీ ఒంటరిగా నిర్భయంగా ఎక్కడికైనా వెళ్లి ఉద్యోగాలు చేసే స్థాయికి ఎదిగారని, స్త్రీ ఎక్కడ గౌరవించ బడుతుందో అక్కడే దేవతలు కొలువై వుంటారని అన్నారు. ఈపోటీ ప్రపంచంలో పురుషులతో పోటీపడి చదువుతూ, ఉద్యోగాలు చేస్తూ, తన పిల్లలకు తానేగురువై విద్యా బుద్ధులు నేర్పుతున్న మహిళలను ఈ సందర్భంగా గుర్తుచేస్తూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలతో పాటు ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పసుల శ్రీధర్, గొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# పోలీసుల సాహసం.. ప్రజల తోడ్పాటు

**- పట్టపగలే గొలుసు దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు- గొలుసు దొంగ పట్టివేత, రూ. 4,80,000/- విలువ చేసే 3 తులాల బంగారు పుస్తెల తాడు రికవరీ, నిందితుడు రిమాండ్ మరియు రిమాండ్ కు తరలింపు**

**- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ నడిబొడ్డున పట్టపగలే జరిగిన గొలుసు దొంగతనం ఘటనలో పోలీసులు మెరుపువేగంతో స్పందించి నిందితుడిని నిమిషాల వ్యవధిలోనే పట్టుకున్నారు. మహిళాపై దాడి చేసి బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోవాలని ప్రయత్నించిన దొంగను పోలీసులు, స్థానిక ప్రజల సహకారంతో వెంటాడి పట్టుకోవడంతో పాటు బాధితురాలి ఆభరణాన్ని క్షేమంగా రికవరీ చేసి ఆమెకు అందించారు. ఈ ఘటనతో కామారెడ్డి పోలీసులు ప్రజల రక్షణలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారని మరోసారి నిరూపితమైంది. నిన్న మార్చి 8వ తేదీ సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో ఇసాయిపేట గ్రామానికి చెందిన పుల్లి భారతి (56) కూరగాయలు కొనుగోలు చేసి పాత బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, స్టేషన్ రోడ్‌లోని డి సి బి బ్యాంక్ వద్ద మద్దికుంటకు చెందిన గుండెబోయిన స్వామి (22) అనే యువకుడు ఆమెపై దాడి చేసి, మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోవడానికి ప్రయత్నించాడు. బాధితురాలు ప్రాణ భయంతో కేకలు వేయడంతో, ఆ ప్రాంతంలో విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్స్ మధు మరియు కళ్యాణ్ తక్షణమే స్పందించి, స్థానిక ప్రజల సహాయంతో నిందితుడిని సినిమా ఫక్కీలో వెంబడించి పట్టుకున్నారు. నిందితుడి



నుంచి రూ. 4,80,000/- విలువ చేసే 3 తులాల పుస్తెల తాడును మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి తెలిపారు. విధి నిర్వహణలో అత్యంత అంకితభావం ప్రదర్శించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్స్ మధు మరియు కళ్యాణ్‌లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. "ప్రజల రక్షణే మా ప్రథమ కర్తవ్యం" అని ఈ ఘటన ద్వారా కామారెడ్డి పోలీసులు నిరూపించారని, మహిళలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి ఎస్.హెచ్.ఓ నరహరి తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెడికల్ కాలేజీలో కామారెడ్డి పోలీసుల సైబర్ అవగాహన సదస్సు

**- డిజిటల్ యుగంలో భద్రత మన బాధ్యత - విద్యార్థినులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించిన పోలీసు అధికారులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులు మరియు సిబ్బందికి ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ప్రస్తుత డిజిటల్ యుగంలో మహిళలు మరియు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సైబర్ మోసాల ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, వారిని అప్రమత్తం చేయడం మరియు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థినులు మరియు వైద్య కళాశాల సిబ్బంది చురుకుగా పాల్గొని సైబర్ భద్రతపై విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ టీమ్ ఎస్ఐ నరేష్ మరియు దేవన్‌పల్లి ఎస్ఐ రంజిత్ సమాజంలో పెరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి విపులంగా వివరించారు. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న సైబర్ స్టాకింగ్, ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్స్, మ్యాట్రిమోనీ మోసాలు, ఇన్‌స్టంట్ లోన్ యాప్ వేధింపులు వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలు మరియు ఇతరుల పేర్లతో నటిస్తూ చేసే ఇంపర్సనేషన్ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ, తెలియని వ్యక్తుల నుండి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లను నమ్మి వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. అంతేకాకుండా సోషల్



మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించడం, అనుమానాస్పద లింకులు లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయకుండా ఉండడం, వ్యక్తిగత సమాచారం పబ్లిక్‌గా షేర్ చేయకూడదని కూడా వివరించారు.

చివరగా, ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఏమాత్రం భయపడకుండా లేదా ఆలస్యం చేయకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేయాలని లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులు తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో బాధితులు త్వరితగతిన స్పందించడం ఎంతో కీలకమని, పోలీసులు ఎల్లప్పుడూ మహిళల రక్షణ కోసం సిద్ధంగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు కూడా పాల్గొని మహిళా భద్రతకు సంబంధించిన పలు సూచనలు చేసి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్, దేవునిపల్లి ఎస్సై రంజిత్, సైబర్ క్రైమ్ బృందం, షీ టీం బృందం, మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపక బృందం మరియు అక్కడ పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్రమణ్యనగర్ అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసాన కార్యక్రమం

**- 9వ వార్డ్ కౌన్సిలర్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 9 వ వార్డు సుబ్రమణ్యనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు చిన్నారుల కు అన్న ప్రసాన కార్యక్రమం నిర్వహించినారు మరియు 9వ వార్డ్ కౌన్సిలర్ రామతీర్థపు మాధవి రాజు లకు సన్మానం చేసిన అంగన్వాడి టీచర్ శ్రీదేవి ఇచ్చట ఏఎన్ఎం సృజన ఆశ వర్కర్ ఆయా పిల్లలు మహిళలు తదితరులు ఉన్నారు

**బాలానగర్ అంగన్వాడి స్కూల్లో అన్నప్రాసన శ్రీమంతలు**

వేములవాడ పట్టణంలో మున్సిపల్ 15 వ వార్డు పరిధిలోని బాలానగర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు సోమవారం రోజున పిల్లలకు అన్నప్రాసన గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మోక్షారాణి ఆయా పిల్లలు బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.







# వేములవాడ భీమేశ్వరాలయంలో సిబ్బంది నిజాయితీ: రూ. 8 లక్షల బ్రాస్లెట్ భక్తునికి అప్పగింత

**- బ్రాస్లెట్ దొరికితే అధికారులకు అప్పగించిన స్వీపర్:**

**- నాగమణి నిజాయితీకి ప్రశంసలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఒక భక్తుడు పోగొట్టుకున్న విలువైన బంగారు బ్రాస్లెట్‌ను ఆలయ సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు. వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ స్వామివారి దర్శనం కోసం ఆలయానికి వచ్చారు. ఈ క్రమంలో ఆయనకు చెందిన సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్ (అంచనా విలువ రూ. 8 లక్షలు) ఆలయ ప్రాంగణంలో పడిపోయింది. ఆలయంలో అవుట్‌సోర్సింగ్ స్వీపర్‌గా పనిచేస్తున్న డప్పు నాగమణికి ఆ బ్రాస్లెట్ దొరికింది. ఆమె ఏమాత్రం తడబడకుండా వెంటనే దానిని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పోలీసు సిబ్బందికి అందజేశారు. అనంతరం బ్రాస్లెట్ పోగొట్టుకున్న భక్తుడు ఆలయానికి రావడంతో అధికారులు విచారణ జరిపి అది సతీష్ దేనని ధృవీకరించుకుని అతనికి అప్పగించారు. నిజాయితీ చాటుకున్న నాగమణిని ఆలయ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈవో ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆమెకు స్వామి, అమ్మవార్ల శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి సత్కరించారు ఇచట ఆలయ పోలీసు అధికారి మహేందర్ తదితరులు ఉన్నారు





# అగ్ని ప్రమాద కుటుంబానికి అండగా జనసేన నాయకుడు చౌటుపల్లి శివ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఫస్ట్ వార్డ్ లో నిరీగొందుల స్వామి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది ఈ విషయాన్ని మాడిచర్ల భద్రం,రాజు కలిసి జనసేన సీనియర్ నాయకుడు చౌటుపల్లి శివ కి తెలియజేశారు. శివ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు రు.5 వేలు బాధిత కుటుంబానికి కుటుంబానికి జనసేన నాయకులతో కలిసి సోమవారం అందజేశారు. నాయకులు వారికి ధైర్యాన్ని చెప్పి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం చౌటపల్లి శివ మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.



# లోక కళ్యాణంకోసమే శ్రీరామ పారాయణం

- శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు శ్రీ హర్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లోక కళ్యాణమే ధ్యేయంగా, ప్రజలందరి క్షేమానికై శ్రీ రాముని రక్ష సమస్త ప్రాణికోటికి ఉండాలనే సంకల్పంతో కామారెడ్డి పట్టణం దేవునిపల్లిలోని స్వప్నలోక్ కాలనీలో గత 108 రోజులనుండి శ్రీరామ పారాయణం చేస్తున్నామని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు శ్రీ హర్ష తెలిపారు. ఈ శ్రీరామ పారాయణం నవంబర్ 22 న ప్రారంభించామని మంగళవారం రోజున పూర్తి అవుతుందని ఈ 108 రోజుల పారాయణంలో ప్రతి రోజు హనుమాన్ చాలీసా, ప్రతి శనివారం రామరక్ష స్తోత్రం, పారాయణాలు, సహస్ర దీపాలంకరణ, విశేషంగా రుద్రాభిషేకాలు భక్తులు కాలనీ వాసులచే ఘనంగా నిర్వహించడం జరిగిందని, శ్రీరామ జయరామ, జయజయరామ అంటూ ఈ దైవ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సమస్త ప్రపంచం సుఖసంతోషాలతో ఉండాలని భక్తితో పూజలు చేస్తూ ఆ సీతారామచంద్ర స్వామి నీ ప్రార్థించడం జరిగిందని తెలిపారు.



# కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో క్రీడల అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ స్కూల్ / స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కు వినతి

- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో క్రీడల అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ స్కూల్ / స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కోసం కామారెడ్డి పట్టణానికి ఆనుకొని ఉన్న సుమారు 300 ఎకరాల ఏర్పాటు చేయాలని ఇప్పటి వరకు ఉత్తరాది పంజాబ్ లో మాత్రమే స్పోర్ట్స్ విలేజ్ ఉందని అదే విధంగా దక్షణాది రాష్ట్రాలకు చెందిన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయటానికి కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ని దేశ రాజధాని డిల్లీ లో కలిసి వినతి పత్రం సమర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు.యువ ప్రతిభను పెంపొందించడానికి మరియు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి కామారెడ్డి జిల్లాలో సమగ్ర క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయవలసిన తక్షణ అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్ళనని, ఈ విషయంలో, స్పోర్ట్స్ స్కూల్ / స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు కోసం కామారెడ్డి పట్టణానికి ఆనుకొని ఉన్న సుమారు 300 ఎకరాల తగిన ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, ప్రతిపాదిత స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యం వల్ల క్రీడా అభివృద్ధికి ప్రత్యేక కేంద్రంగా, నివాస శిక్షణ, కోచింగ్, హాస్టళ్లు, ఆట స్థలాలు, ఇండోర్ స్టేడియంలు మరియు బహుళ క్రీడా విభాగాలకు అనుబంధ మౌలిక సదుపాయాలను అందిస్తుందనీ, దీని ద్వారా గ్రామీణ మరియు పట్టణ యువత క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తుందనీ తెలిపారు. కామారెడ్డి జిల్లా నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, పెంపొందించడం, శాస్త్రీయ శిక్షణ మరియు ఆధునిక శిక్షణ సౌకర్యాలను అందించడం ద్వారా రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కోసం అవకాశాలను సృష్టించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందనీ, తెలంగాణ క్రీడా పర్యావరణ వ్యవస్థలో కామారెడ్డి జిల్లా పాత్రను పెంచుతుందనీ అన్నారు. కామారెడ్డి పట్టణానికి భూమి దగ్గరగా ఉన్నందున మెరుగైన కనెక్టివిటీ మరియు విద్యా మరియు నివాస సౌకర్యాలతో భూమిని గుర్తించిన తర్వాత, సంబంధిత క్రీడా



అభివృద్ధి పథకాల కింద ఆమోదం మరియు నిధుల కోసం అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. అందువల్ల సాధ్యాసాధ్యాల అంచనా కోసం వీలైనంత త్వరగా ప్రక్రియను ప్రారంభించాలని మరియు తదుపరి చర్య కోసం ప్రభుత్వానికి వివరణాత్మక నివేదికను సమర్పించాలని కేంద్ర యువజన, క్రీడా శాఖ మంత్రి గారిని కలిసి విన్నవించినట్టు తెలిపారు.

# కథలాపూర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం అన్న ప్రసాన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ ఆదేశాల మేరకు సోమవారం రోజున అక్షరాభ్యాసం అన్న ప్రసాన కార్యక్రమం నిర్వహించినారు కార్యక్రమంలో కథలాపూర్ సర్పంచ్ నవనంది శేఖర్ కార్యదర్శి సాయినాథ్ సిహెచ్ఓ సుగుణ ఏఎన్ఎం శిరీష ఆశాలు దివ్య దేవిక అంగన్వాడి శారద రాజేశ్వరి జలజ ఆయలు గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ర్యాలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాట్లాడుతూ మెడిపపన్న ఆదేశాల మేరకు అన్ని కలెక్టర్ కార్యాలయం ర్యాలీ నిర్వహించడం జరిగిందని, తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాసం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సాయం తక్షణమే అందించాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల సాగుభూమి కేటాయించాలని జీవో నెంబర్ 58.59 ప్రకారం అసైన్మెంట్ భూములను పట్టచేసి అమ్ముకొనుటకు హక్కు కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు కొరకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నారని, దానితోపాటు ఇసుక, సిమెంట్ ఎస్సీలకు ఉచితంగా ఇవ్వాలని, స్థలం లేని వారికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు ప్రకారం ఎస్సీలకు కూడా పోడు భూములను వర్తింపజేయాలని, విద్యకు చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యా సంస్థలలో 25 శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ శాఖకు 15వేల కోట నిధులు



కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, పరిశుద్ధ కార్మికులకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారికి 20 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, తోళ్ల పరిశ్రమకు 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి, లీడ్ క్యాప్ భూములను పరిరక్షించుటకు, చైర్మన్ నియమించి తోళ్ల పరిశ్రమ ఏర్పాటు చేయాలని మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

# మద్యం మత్తులో వాహనం నడిపితే జైలు జీవితం తప్పదు





- ఒకే రోజు 86 మందికి కోర్టు శిక్షలు
- 08 మందికి ఒక రోజు జైలు శిక్ష, 01 వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష- మొత్తం ₹1,22,500/- భారీ జరిమానా విధింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు కేవలం వాహనదారుడినే కాకుండా, రోడ్డు మీద ప్రయాణించే ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతున్నాయి.

ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తులను పోలీసులు పట్టుకుని కోర్టు ముందు హాజరుపరిచారు. కేసుల తీవ్రతను పరిశీలించిన న్యాయమూర్తి మొత్తం 86 మందికి వివిధ రకాల శిక్షలు విధించారు. వీరిలో 08 మందికి ఒక రోజు జైలు శిక్ష, 01 వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, మిగతా వారికి కలిపి ₹1,22,500/- రూపాయల జరిమానా విధించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల ఒక కుటుంబం మాత్రమే కాకుండా అనేక కుటుంబాల జీవితాలు దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం చేసే తప్పిదం జీవితాంతం బాధకు కారణం కావొచ్చని హెచ్చరించారు.

ప్రజలందరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, మీ భద్రతతో పాటు ఇతరుల భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# కేటీఆర్ చేతుల మీదుగా కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డికి సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కేటీఆర్ మరియు వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి 2వ వార్డ్ కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో జ్యోతి తిరుపతిరెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు అలాగే వేములవాడ 5 వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ 9 వ వార్డు కౌన్సిలర్ రామతీర్థపు మాధవి రాజు 11 వార్డ్ కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ లను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఇచట బిఆర్ఎస్ కౌన్సిలర్లు అభ్యర్థులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భూమేష్ గుప్తాకు కైలాస్ శ్రీనివాసరావు పరామర్శ

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా తండ్రి మొగిలిపల్లి శంకరయ్య మృతి పట్ల మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నేడు భూమేష్ గుప్తా నివాసానికి వెళ్లిన కైలాస్ శ్రీనివాసరావు, శంకరయ్య భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**నివాళులర్పించిన ప్రముఖులు:**

కైలాస్ శ్రీనివాసరావుతో పాటు పీసీసీ జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కంచర్ల లింగం, గౌరీ శంకర్, కస్తూరి నరహరి, గంప ప్రసాద్, పెన్సిల్వార్ శ్రీకాంత్, వలపిశెట్టి భాస్కర్, వెంకటేష్, పీఏ గంగాధర్, పీఆర్ఓ గాజి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు తరలివచ్చి అంజలి ఘటించారు.వ్యాపారవేత్త మాత్రమే కాదు.. గొప్ప మానవతావాది ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, “మొగిలిపల్లి శంకరయ్య కేవలం గొప్ప వ్యాపారవేత్త మాత్రమే కాదు, మృదుస్వభావం కలిగిన గొప్ప మానవతావాది“ అని కొనియాడారు. యువ నాయకులు వలపిశెట్టి భాస్కర్ మాట్లాడుతూ, మొగిలిపల్లి కుటుంబం రెండు తరాలుగా సమాజానికి సేవలందిస్తున్న “సేవా శిఖరాలు“ అని గుర్తు చేసుకున్నారు.పట్టణ అభివృద్ధిలో మరియు ఆర్యవైశ్య సంఘ సేవా కార్యక్రమాల్లో శంకరయ్య అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.



# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో మాత శిశు సంరక్షణ ఉచిత వైద్య సేవలు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి




రాజమండ్రి రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ కేంద్రం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో నిర్వహించే మాతా శిశు సంరక్షణ పథకం సోమవారం రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో కాతేరు తొర్రేడు కోలమూరు కొంతమూరు వెంకటనగరం నిడిగట్ల గ్రామంలోని 100 మంది గర్భిణీలు మరియు బాలింతలకు డాక్టర్ ఇ నాగదేవి నాగదేవి గారూ వైద్య పరీక్షలు నిర్వహించినారు వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ మరియు పౌష్టికాహారము కిట్లు పంపిణీ చేయడం జరిగింది గర్భిణీలు మరియు బాలింతల పౌష్టి కారక కీట్స్ లో తేనె 100 గ్రాములు , పెసరపప్పు కిలో ,రాగి పిండి కిలో ,బన్సీ రవ్వ కిలో , కందిపప్పు కిలో ,మినప్పప్పు కిలో ,ఆర్గానిక్ బెల్లం కిలో,చవ్యన్ ప్రాస 500 గ్రాములు ఉంటుంది. ఈ కార్యక్రమంలో స్వామి సేవ్యానందజి మహారాజ్, స్వామి స్వసం వేద్యానంద్ జీ మహారాజ్ ,డాక్టర్ ఈ నాగదేవి వైద్యాధికారిన్ని కేవీఎస్ ప్రసాద్ వెదురు నగరం , జీవీకే ఓరియంటల్ ఎయిడెడ్ హై స్కూల్ రిటైర్డ్ ఉపాధ్యాయులు పి సాయి పని కుమార్, వాన రాసి నాగేశ్వరరావు, ఏఎన్ఎం లు బి ఎన్ ఎం జ్యోతి, వై ఎన్ శైలజ, జీకే రూప, సిహెచ్ సీత, ఎం దేవి, ఎం.రవి , రామకృష్ణ మిషన్ సిబ్బంది మరియు కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.,

# విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కేవలం కళాశాల మాత్రమే కాకుండా తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని, విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ పై తల్లిదండ్రులు దృష్టిపెట్టాలని ఏబీఎన్ పిఆర్ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రామ్మోహన్ అన్నారు. డిగ్రీ చదువుచున్న విద్యార్థుల విద్యా ప్రగతి మరియు సర్వతోముఖాభివృద్ధిని పర్యవేక్షించే లక్ష్యంతో తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాన్ని కళాశాలలో సోమవారం డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కేవలం విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యాల పట్ల కళాశాల యాజమాన్యం శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. రాబోయే పరీక్షల సన్నద్ధత పై వారు ప్రత్యేక సూచనలు చేశారు. విద్యార్థి మార్కులు, తరగతి గదిలో వారి ప్రవర్తనను ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వైస్ ప్రిన్సిపాల్ డా.రమేష్ ఎల్లాప్రగడ సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# వారం రోజుల్లో ఇంటి పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి- ఎంపీడీఓ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లను వారం రోజుల్లోగా వంద శాతం పూర్తి చేయాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్దేశించిన గడువులోగా బకాయిలతో సహా పన్నులన్నీ వసూలు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ కే.ఎస్. వీరన్న మాట్లాడుతూ, పన్నుల వసూలులో అలసత్వం వహించకూడదని, క్షేత్రస్థాయి లో సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించి, బకాయిలు చెల్లించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రావెల పౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన వడ్డీల కుటుంభం డబ్బై కి పైగా వయస్సు గల జల్లూరి గంగరాజు తల్లి తండ్రులు ను కోల్పోయి అనాధాలుగా ఉన్న మునిమనవళ్లు కు ఆసరాగా మారిన సందర్భం లో ఇక్కట్లు ఎదుర్కొంటు న్నారు. ఈ నేపధ్యం లోనే కంటి ఆపరేషన్ జరిగింది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కుటుంభం గురించి రావూరుపాడు వెంకటేశ్వరరావు ద్వారా తెలుసుకున్న రావెల ఫౌండేషన్ స్పందించి ఈ కుటుంబానికి సహాయం అందించారు. విజయవాడ కు చెందిన రావెల ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ సౌజన్యంలో గంగరాజు కుటుంబానికి మూడు వేల రూపాయలు విలువైన నిత్యవసర వస్తువులు అందించారు. ఒక సంవత్సరం పాటు ప్రతి నెలా ఈ సహాయాన్ని అందిస్తామని సభ్యులు రేకపల్లి వెంకట్రావు తెలిపారు. ఆయన తో పాటు జక్కుల భద్రం, మల్లిపూడి హనుమంతు, నేకూరి చంటిబాబు, అలాగే జనసేన నాయకులు గెడ్డం విజయ భాస్కరరావు పాల్గొని వీటిని అందచేశారు.



# విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే ముప్పిడి సమీక్ష

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో సోమవారం సర్వశిక్షా అభియాన్ డీఇ రాజకుమార్, నియోజకవర్గంలోని ఏంఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే వెంకటేశ్వరరావు నియోజకవర్గం లోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, అమలులో ఉన్న విద్యా కార్యక్రమాల పురోగతిపై ఈ సందర్భంగా వారితో చర్చించారు. నియోజక వర్గ పరిధిలో ఉన్న పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల పై అంచనాలు తయారు చేసి నివేదిక అందించాలని ఆదేచించారు.



# ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అమలులోకి తేవాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అమలులోకి తేవాలని కోరుతూ
తాళ్లపూడి మండల సమాఖ్య కార్యాలయమందు మండల స్థాయి కన్వర్జేన్స్ మరియు సమాఖ్య ప్రత్యేక సమావేశం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీ.పీ.ఎం వల్లి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధివిధానాలు గురించి ఆరోగ్యం గురించి ప్రకృతి పద్ధతిలో పండించిన ఆహారం తినడం వల్ల వచ్చే లాభాల గురించి వివరించారు. ఈ నేపథ్యం లో ఏపీఎం మంగాయమ్మ మాట్లాడుతూ సంఘాలలో అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మీ మాట్లాడుతూ సప్త సూత్రాలు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహార పదార్థాల గురించి అవి ఎక్కడ నుంచి సరఫరా చేయబడతాయి అనేది వివరంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు, వీవోఏ లు, ఎఫ్ పి ఓ బోర్డ్ డైరెక్టర్లు, మండల సమైక్య సిబ్బంది, ఎఫ్.పి.ఓ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద కుటుంబానికి అండగా టిడిపి నాయకుడు జొన్న బాలకృష్ణ


కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఫస్ట్ వార్డ్ లో నెరుగుందుల స్వామి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది విషయాన్ని తెలుసుకున్న కొవ్వూరు మండల టిడిపి యువత బీసీ సంక్షేమసంఘ అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ బాధ్యత కుటుంబానికి అండగా నిలిచారు 50 కేజీల బియ్యాన్ని బాధ్యత కుటుంబానికి కూటమి నాయకులతో కలిసి సోమవారం అందజేశారు. కూటమి నాయకులు వారికి ధైర్యాన్ని చెప్పారు కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కొప్పాక విజయకుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చౌటుపల్లి వీర్రాజు కొవ్వూరు మండలం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జొన్నకూటి గంగాజలం ఎస్టీ సెల్ మండల సెక్రెటరీ చినమత్తి వెంకన్న జట్టు సత్యనారాయణ (గెడ్డ) జనసేన నాయకులు పెరుగు శివ మడిచర్ల నాగరాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి నుంచి గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి




కొవ్వూరు మహిళల్లో పెద్ద ఆరోగ్య సంస్థగా ఉన్న గర్భాశయ క్యాన్సర్ నివారణకు గాను హెచ్ పి వి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ డిఎంహెచ్వో కె సంధ్య తెలిపారు. డిప్యూటీఎంహెచ్ఓ కె సంధ్య మాట్లాడుతూ మంగళవారం నుండి కొవ్వూరు పట్టణం కొవ్వూరు మండలంలో గల హెల్త్ సెంటర్ పి హెచ్ సి లలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఆస్పత్రిలో ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తున్నామని . కొవ్వూరు డివిజన్ పరిధిలో 4410 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు ఈ వ్యాక్సిన్ కార్యక్రమం మూడు నెలలపాటు ఉంటుందని అర్హులైన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు తెలిపారు.

# చిలకలడోన గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఏపీ ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు...

కర్నూలు జిల్లా మార్చి09 నీలిగిరి వార్త

కర్నూలు జిల్లా మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వం యొక్క భూమిని స్వాధీనం చేసుకావాలని కర్నూల్ జిల్లా సబ్ కలెక్టర్ గారికి వినతి ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ చిలకల డోన ఎస్సీ కాలనీలో కమిటీ హాల్ ని ఏర్పాటు చేసి ఇవ్వాలని ప్రభుత్వం యొక్క భూ పరిశీలనకు ఎమ్మార్వో మేడం గారు మా గ్రామానికి వచ్చి మాకు కమ్యూనిటీ హాలు స్థలాన్ని సందర్శించి ఆ యొక్క గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకొని మాకు కమ్యూనిటీ హాల్ కు ఏర్పాటుచేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వారిని కోరడం జరిగింది. లేని ఎడల ప్రజా సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని, కచ్చితంగా రంగమ్మ పేరు పైన ఏవైనా రికార్డులను పరిశీలించి మాకు తగిన న్యాయం చేయాల్సిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# ప్రజావాణి లో అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు వచ్చాయి. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు. ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ–వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రవాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.